మూడు నెలల్లో 464 ప్రసవాలు

దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో పెరుగుతున్న కాన్పులు

- అందుబాటులో వైద్యులు, మెరుగైన సేవలు
- నవజాత శిశువులకు ఫొటోథెరపీ ద్వారా చికిత్స



దేవరకొండ ఆస్పత్రి

దేవరకొండ: దేవరకొండలోని సర్కారు దవాఖానాలో ప్రసవాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టాల్సి రావడంతోపాటు ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేస్తూ నగదు ప్రోత్సాహకాలు అందిస్తుండడంతో ఈ ఆస్పత్రిలోనే కాన్పు చేయించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా గడిచిన మూడు నెలల కాలంలో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డు స్థాయిలో కాన్పులు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి.

మెరుగైన వైద్యసేవలు అందుతుండడంతో..

గతంతో పోల్చితే దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటీవల కాలంలో కాన్పుల సంఖ్య పెరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఈ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన నవజాత శిశువుల కోసం ఎస్‌–ఐసీయూ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ద్వారా శిశువులకు ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఫొటోథెరపీ ద్వారా నవజాత శిశువులకు వైద్యం చేస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. దీనికితోడు కరోనా.. ప్రజలు ఆర్థిక స్థితిగతులు కాస్త క్షీణించిన నేపథ్యంలో ప్రైవేట్‌కు వెళ్లలేక దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు చేయించుకునేందుకు గర్భిణులు ముందుకొస్తున్నారు.

గడిచిన మూడు నెలల కాలంలో..

దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో గడిచిన మూడు నెలల కాలంలో 464 ప్రసవాలు జరిగినట్లు వైద్యులు పేర్కొంటున్నారు. నవంబర్ మాసంలో 181 ప్రసవాలు, అలాగే డిసెంబర్‌లో 151, జనవరి నెలలో 132 ప్రసవాలు జరిగినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘణాంకాలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగే ప్రసవాలకు దీటుగా ఉన్నాయని వైద్యాధికారుల రికార్డులు చెబుతున్నాయి. అలాగే దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణి, బాలింతల కోసం వార్డును ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తుండడంతో దూర ప్రాంతాల వారు దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు చేయించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు.

మెరుగైన సేవలు అందిస్తున్నాం



దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలందిస్తున్నాం. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది మూడు నెలల్లోనే ఆస్పత్రిలో 464 ప్రసవాలు చేశాం. జిల్లా కేంద్ర ఆస్పత్రికి దీటుగా ఇక్కడ ప్రసవాలు చేస్తున్నాం.

– రాములునాయక్, సూపరింటెండెంట్, దేవరకొండ ఏరియా ఆసుపత్రి

అందుబాటులో 30 మంది వైద్యులు

వివిధ విభాగాల్లో 30 మంది వైద్యులు దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు అందిస్తున్నారు. వీరికితోడు 45 మంది వైద్య సిబ్బంది ఉన్నారు. గైనకాలజిస్ట్, అనస్థీషియా, పిడియాట్రిషన్, ఫల్మనాలజిస్ట్, జనరల్ సర్జన్‌లు ఆయా విభాగాల్లో వైద్యసేవలు అందిస్తున్నారు. కాగా హైరిస్క్ కేసుల్లో పేషంట్లను రెఫర్ చేస్తుండడంతో కొంతమేర రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పూర్తి స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురాగలిగితే అత్యవసర సమయాల్లోనూ దేవరకొండ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యసేవలు అందించవచ్చునని ఇక్కడి వైద్యులు పేర్కొంటున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


హైమాస్ట్‌లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని గేమ్యా నాయక్‌తండాలో తన నిధులతో రూ.3లక్షల విలువ గల హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశం యావత్తు తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, భగవాన్‌నాయక్, తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్‌యాదవ్, సర్పంచ్‌లు నరేష్‌నాయక్, లింగయ్య, శంకర్ నాయక్, సంజీవరెడ్డి, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, నాయకులు రవినాయక్, చిరంజీవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు


సమావేశంలో మాట్లాడుతున్న బీఎల్‌ఆర్

మిర్యాలగూడ : పేదింటి ఆడపిల్లల భవిష్యత్ కోసం అర్హులైన వారికి సుకన్య సమృద్ధియోజన ఖాతాలను బీఎల్‌ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఓపెన్ చేయించనున్నట్లు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా 0–10 ఏళ్ల ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన కింద రూ.250 డిపాజిట్ రుసుము చెల్లించి కార్డును ఇంటింటికి అందజేయనున్నట్లు తెలిపారు. డిపాజిట్ల కార్యక్రమ విధివిధానాలను ఈనెల 18న ప్రకటిస్తానని తెలిపారు. అప్పటివరకు డిపాజిట్ చేసిన వారి కార్డులను అదే రోజు ఇంటికి వెళ్లి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం అంతటా ఈ పథకం అమలుకు బీఎల్‌ఆర్ బ్రదర్స్ చేయూతనందించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, డీసీసీ మాజీ జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, జాని, రామకృష్ణ, పందిరి అనిత, రవినాయక్, నాయకులు మోయిజ్, ఇమ్రాన్, అబ్దుల్లా పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసా రవి అన్నారు. గురువారం పట్టణంలోని ఐదో వార్డులో కౌన్సిలర్ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరాన్ని ఈదులగూడెం, హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు 18ఏళ్ల నుంచి వయస్సు పైబడిన వారి వరకు ఈ కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించుకోవచ్చాన్నారు. అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు, అవసరం లేని వారికి ఉచితంగా కళ్ల అద్దాలు, మందులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం. బాలాజీనాయక్, బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు పల్నాటి జానకిరాంరెడ్డి, పుట్టపాక శ్రీనివాస్, జన్నపాల కిరణ్, అమిరెడ్డి రామచంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, డాక్టర్లు శిరీష, పీఎంఓఏ శ్రీధర్, సుపర్‌వైజర్ రాంబాబు, ఏఎన్‌ఎం విజయలక్ష్మి, మాధవి, రోజా, ఆశ వర్కర్లు స్రవంతి, నవ్య, అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, రజిత పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, కౌన్సిలర్

దేవరకొండ : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని కట్టకొమ్ముతండా సర్పంచ్ శివయ్య కోరారు. గురువారం కట్టకొమ్ముతండా గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతీలాల్ పాల్గొన్నారు.

ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలి


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని వైజాక్ కాలనీని పర్యాటక ప్రాంతంగా గుర్తించి ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీలో సమావేశాల్లో ఈమేరకు ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ వైజాక్ కాలనీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఎకో టూరిజాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని, వైజాక్ కాలనీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ముగిసిన జిల్లా స్థాయి ఎద్దుల పోటీలు


నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని నాయకునితండాలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఎద్దుల పోటీలు గురువారం ముగిశాయి. మొదటి బహుమతి మండలంలోని సుంకిచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కేశావత్ జ్యోతిరామకృష్ణ నాయక్‌కు చెందిన ఎద్దుల జత రూ. 30వేలు, రెండో బహుమతి అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి చెందిన సైదానాయక్ రూ. 20వేలు, మూడవ బహుమతి తిరుమలగిరి మండలం గాత్‌తండాకు చెందిన మన్య రూ.15వేలు, నాల్గొ బహుమతి తిరుమలగిరి మండలం గర్కనట్‌తండాకు చెందిన బాలకృష్ణ ఎద్దుల జత రూ. 10వేలు, ఐదో బహుమతి గర్కనట్‌తండాకు చెందిన శంకర్ ఎద్దుల జత రూ.5వేలు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి కమిటీ నిర్వాహకులు నగదు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరావత్ కొండా నాయక్, కమిటి నిర్వహకులు రమేష్, బాల్‌చందర్, భిక్షానాయక్, హాతీరాం, బిక్షా, సేవా, స్వామి, టిక్యా, రంగా, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్య, నాటక పోటీలకు హాజరుకావాలని ఆహ్వానం


రమణాచారికి ఆహ్వానం అందజేస్తున్న రాంచందర్‌రావు

మిర్యాలగూడ : మార్చి 10వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు 11 రోజుల పాటు మిర్యాలగూడలో నిర్వహించే జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ.రమణాచారిని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు, నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తడకమళ్ల రాంచందర్‌రావు ఆహ్వానించారు. గురువారం హైదరాబాద్‌లోని రమణాచారి నివాసంలో రాంచందర్‌రావు కలిసి ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాటకోత్సవాలు నిర్వహించాలని, ప్రభుత్వం అందించే నంది అవార్డుల మాదిరిగా థియేటర్ అవార్డులు కూడా ప్రదానం చేయాలని, నాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నాటకరంగ కార్మికులకు నెలనెలా పింఛన్లు అందించాలని కోరారు. ఈ సందర్భంగా రమణాచారి స్పందిస్తూ నాటకరంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు రాంచందర్‌రావు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు మానుకోవాలి

మిర్యాలగూడ : నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు మానుకోవాలని వేములపల్లి బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దైద జాన్సన్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడిన మాటలను కొందరు కాంగ్రెస్ నాయకులు వక్రీకరించి అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్, కిశోర్, మట్టయ్య, సుధీర్, రవి, అజయ్, విజయ్, అక్బర్, రాజు, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

మిర్యాలగూడ : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని ప్రజాసంఘాల పిలుపుమేరకు ‘చలో హైదరాబాద్’ కార్యక్రమానికి వెళ్తున్న నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. గురువారం హైదరాబాద్‌కు వెళ్తున్న వారిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాలోతు వినోద్‌నాయక్ మాట్లాడారు. అరెస్ట్ అయిన వారిలో పాపానాయక్, సుబాని, రవి, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ గ్రామాల్లో ఉన్న డీవైఎఫ్‌ఐ కార్యకర్తలను గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌లు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం సొంత పూచీకతుపై వారిని విడుదల చేశారు.


మిర్యాలగూడ : దామరచర్ల పోలీస్ స్టేషన్ అరెస్టయిన నాయకులు

నిడమనూరు : కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా స్థానిక ఆ సంఘం నాయకులను గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, కేవీపీఎస్ మడల కార్యదర్శి శివ, సీఐటీయు నాయకులు చరణ్‌రాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 30మందికి జరిమానా

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధ, గురువారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడిన 30మందిని కోర్టులో హాజరుపరుచగా ఒక్కొక్కరికి లోక్ అదాలత్‌లో భాగంగా రూ.2100 జరిమానా విధిస్తూ రెండో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వినుకొండ మాధవి తీర్పునిచ్చారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ దోరేపల్లి నర్సింహులు ఆధ్వర్యంలో డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వీరందరిని నల్లగొండలోని టీటీఐ వద్ద కౌన్సిలింగ్‌కు పంపించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అయితే కుటుంబ సభ్యులు ఎంత ఇబ్బందులు పడుతారో ఒక్కసారి ఆలోచించాలన్నారు.

అగ్గి తెగులు నివారణపై రైతులకు అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ నాగమణి

మిర్యాలగూడ : మండలంలోని రాయినిపాలెం గ్రామంలో అగ్గి తెగులు ఆశించిన వరిపంటను ఏడీఏ పోరెడ్డి నాగమణి గురువారం పరిశీలించారు. అనంతరం రైతులకు అగ్గి తెగులు నివారణపై అవగాహన కల్పించారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120గ్రాములు ఒక ఎకరానికి లేదా ఐసోప్రోతయోలైన్ 300 మిల్లీ లీటర్లు లీటర్ నీటికిలో కలిపి ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. అగ్గితెగులు ఉన్న వరిపొలంలో యూరియాను వెంటనే వేయకూడదని, మందులను పిచికారీ చేసిన తరువాత మాత్రమే యూరియాను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వప్న, రైతులు లక్ష్మీ నారాయణ, మంగయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఏకే ఫౌండేషన్ సేవలు అభినందనీయం

హాలియా : నిరుపేదలకు ఏకే ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని యాచారం గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగుడు కులుకుపల్లి కొండయ్యకు ట్రై సైకిల్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతలో స్ఫూర్తిని, ప్రజల్లో చైతన్యాన్ని నింపుతున్న కట్టబోయిన అనిల్‌కుమార్‌ను అభినంస్తున్నట్లు తెలిపారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు సేవలు అందించడానికే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదయ్య, కోట వెంకన్న యాదవ్, ఇసురాజు శ్రీను, అనితరమేష్, కృష్ణాచారి, మల్లిఖార్జున్, శంకర్, సుధాకర్‌చ అంజయ్య, లింగయ్య, నాగయ్య, పరమేష్ తదితరులు ఉన్నారు.


దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


జోడో యాత్రలో పాల్గొన్న జయవీర్‌రెడ్డి

హాలియా : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ‘హాథ్ సే హాథ్ జోడో’ యాత్రకు మద్దతుగా గురువారం హాలియా మున్సిపాలిటీలోని 11వ వార్డులో నిర్వహించిన ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, సైదులు, హనుమంతరావు, ఏసురాజు, సుధాకర్, జంపాల ఆనంద్‌కుమార్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన బద్దెల నాగరాజు బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మృతదేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాగరాజు కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజరమేష్ యాదవ్, కాలసాని చంద్రశేఖర్ యాదవ్, వెంకన్న, చంటి ఉన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.5.50కోట్లను మంజూరు చేయించినందుకు గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాల్ వెంకటేశ్వరనగర్‌లో కొన్నేళ్లుగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ క్రమంలోనే మురుగుకాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్, పులిరాజు, క్షత్రజ్ఞరాజు, యాదయ్య, నారాయణ, నర్సింహా, గోపి, రాములు తదితరుల పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య అన్నారు. గురువారం మండలంలోని దుగ్యాల, తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి వీరయ్య, ఎంఈఓ తరి రాము, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదతరుల పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిడమనూరు : స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి గవర్నర్, విద్యామంత్రి, కలెక్టర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జాతీయ ప్రధాన కార్యదర్శిగా సురేశ్

మిర్యాలగూడ టౌన్ : మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శిగా దామరచర్ల మండలం తెట్టెకుంట గ్రామానికి చెందిన తాళ్లపల్లి సురేష్‌ను నియమిస్తూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, డాక్టర్ చిక్కుడు గుండాలు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలో సురేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బొప్పాని నగేష్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, తాళ్లపల్లి రమేష్, విజయ్, స్వర్ణలత, రోజా పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలని సీఎంకు లేఖ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలని కోరుతూ గురువారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ మెయిల్ ద్వారా లేఖను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2016లో పెంచిన మెస్ చార్జీలతోనే విద్యార్థులకు మెనూ అందజేస్తున్నారని, ఆ చార్జీలు ప్రస్తుతం విద్యార్థులకు సరిపోవడం లేదని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు చెల్లించే విధంగా కృషి చేయాలని ఆ లేఖలో జాజుల పేర్కొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

చింతపల్లి : మండల పరిధిలోని ధైర్యపురితండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని గురువారం మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎరుకల జంగయ్య, ఉపాధ్యక్షుడిగా వాంకుడావత్ జంపా, ప్రధాన కార్యదర్శిగా జహంగీర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాంకుడావత్ రవి, సర్పంచ్ బాల్‌సింగ్, మాజీ సర్పంచ్ వాంకుడావత్ శక్రునాయక్, బాబు, సిద్ధు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

‘బజాజ్ ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలి’

మిర్యాలగూడ అర్బన్ : బజాజ్ ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జీరో ఫైనాన్స్ అని చెప్పి ప్రజలను లోన్లు తీసుకునేలా చేసి తీరా లోన్లు తీసుకున్నాక అడ్డంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈఎంఐ పేమెంట్ చేసినా మరల డబ్బులు కట్టాలని ప్రజలను మోసం చేస్తున్నారని, లోన్లు ఇచ్చే క్రమంలో చెక్కులు, అకౌంట్ నంబర్ తీసుకుని ఈఎంఐ ఒక్క రోజు దాటినా రూ.2వేలకు రూ.500వరకు ఫైన్ కట్టించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారి దోపిడీని అరికట్టకుంటే సీపీఐ ఆధ్వర్యంలో బజాజ్ ఫైనాన్స్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

దేవరకొండ : మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని మిర్యాలగూడ డివిజన్ ఇన్‌చార్జ్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పలు మెడికల్ షాపులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకే మెడికల్ షాప్ నిర్వాహకులు మందులు విక్రయించాలని సూచించారు. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్ నిర్వాహకులు మందులు విక్రయించకూడదని ఆయన సూచించారు. శాంపిళ్లను కూడా విక్రయించకూడదన్నారు. ఆయా దుకాణాలకు సంబంధించి అనుమతి ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్‌లను పరిశీలించారు.

అర్హులకే దళిత బంధు ఇవ్వాలి

త్రిపురారం : ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని నిజమైన అర్హులకే ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అవిరెండ్ల సైదులు, బొజ్జ సోమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగ దండోరా కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దళితుల సమస్యల కోసం నిర్వహిస్తున్న మహాసభను గ్రామ గ్రామ నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ మొండికత్తి అశోక్, విజయ్, సైదులు పాల్గొన్నారు.

వాహనదారులు పోలీసులకు సహకరించాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వాహనదారులు పోలీసులకు సహకరించాలని కొండమల్లేపల్లి ఎస్‌ఐ వీరబాబు కోరారు. గురువారం మండల కేంద్రంలోని పలు కాలనీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వాహనాలను తమ ఇష్టానుసారంగా పార్కింగ్ చేయొద్దని, ప్రధాన రహదారిపై, చౌరస్తా ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వేతనాలు చెల్లించాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలోని ఉద్యోగుల వేతనాలను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు మాలి జగన్‌మోహన్‌రెడ్డి, ఏలేటి వినోద్‌కుమార్, కుందారపు శ్రీధర్‌కుమార్, లగిశెట్టి చైతన్య, లత, నల్లమేకల వెంకయ్య, చాడ విజయ నిర్మల తదితరులు ఉన్నారు.